ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.05.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈరోజు హైదరాబాద్లో బుద్ధ పౌర్ణిమ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు..

2. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు.

3. రేపటి నుంచి తెలంగాణ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పాలీసెట్ ప్రవేశ పరీక్ష కూడా రేపు జరుగుతుంది.

4. రాష్ట్రంలో శనివారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.

**BUDDA JAYANTHI:** బుద్ధ పూర్ణిమను ఈరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సికింద్రాబాద్ లోని మహా బుద్ధ విహార్ లో ఈ మధ్యాహ్నం ఏర్పాటైన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బుద్ధ భగవానుని జీవన విధానం, ఆయన బోధనలు గుర్తు చేసుకున్నారు. గడిచిన 2 వేల 500 సంవత్సరాలుగా బుద్ధ భగవానునని

బోధనలు, ఇప్పటికీ ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రతి పనిని ధ్యానంగా భావించి చేయాలన్న సూక్తి, తనకు స్ఫూర్తినిచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రాష్ట్రంలో ఒక ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించేందుకు ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని కూడా ముఖ్యమంత్రి తెలిపారు. సమాజంలో పెరిగిపోతున్న అసహనం, అసూయ.. ఆందోళన కలిగించే విషయాలని, వీటిని అధిగమించేందుకు బుద్ధ భగవానుని సందేశాన్ని అనుసరించాల్సిన అవసరం, దేశానికి ఉందని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి బుద్ధుడి సందేశాలు ప్రచారం చేయడంలో, తాను వ్యక్తిగతంగానూ, ప్రభుత్వం తరఫున కూడా కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ కే. రమేశ్ నాయుడు- బుద్ధ భగవానునకి ఘనంగా నివాళులర్పించారు. బుద్ధ భగవానుడు మానవవాళికి జీవన విధానాన్ని, యావత్ ప్రపంచానికి అష్టాంగ మార్గాన్ని ప్రసాదించారని అన్నారు. ఈ సందర్భంగా బుద్ధ భగవానుని జీవితం ఆయన బోధనలపై ప్రచురించిన పలు పుస్తకాలను ప్రముఖ వ్యక్తులతో కలిసి రమేశ్ నాయుడు ఈరోజు ఆవిష్కరించారు. హుస్సేన్ సాగర్ లోని బుద్ధ విగ్రహం వద్ద ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పర్యాటక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **(MSL)**

**KISHANREDDY:** రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారానికి ఖమ్మం వెళుతూ, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. అన్ని రకాల వరిధాన్యాలను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, వాటిని రాష్ట్రప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, అన్ని రకాల వరిధాన్యాలకు 500 రూపాయల బోనస్ అందించాలని కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **(MSL)**

**KOMATIREDDY :** జూన్ 5 తో బీఆర్ఎస్ చాప్టర్‌కు తెరపడుతుందని- తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఘోర పరాజయం తప్పదని అంచనా వేసిన మంత్రి.. ఫలితాల వెల్లడి తర్వాత మేడిగడ్డ బ్యారేజీ మాదిరిగానే బీఆర్ఎస్ కూడా శిథిలావస్థకు చేరుకుంటుందని వ్యాఖ్యానించారు. **(DESK)**

**HARISHRAO :** మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు - హరీశ్‌రావు ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, కమలాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో వరిధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల వివిధ గ్రామాల్లో వరిధాన్యం తడిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. **( PTC/JBP )**

**INTERMEDIATE :** తెలంగాణలో రేపటి నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 4 నుంచి ప్రారంభవుతాయి. ఇదిలా ఉండగా, తెలంగాణలో పాలిసెట్ ప్రవేశ పరీక్షలు కూడా రేపు నిర్వహిస్తారు. **(DESK)**

**ADD INTERMEDIATE :** రాష్ట్రంలోని 250 కేంద్రాలలో జరిగే పాలిసెట్ పరీక్ష కోసం మొత్తం 92వేల 808 మంది అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు జరుగుతుంది. పరీక్షకు ఒక గంట ముందే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. అయితే అభ్యర్థులను ఉదయం 11 గంటల తర్వాత పరీక్ష హాలులోకి అనుమతించరు. **(DESK)**

**SUSPENSION :** కామారెడ్డి జిలా బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ అలీమ్ ను అధికారులు సస్పెండ్ చేశారు. అలీమ్, గతంలో నిర్మల్ జిల్లా భైంసా కమిషనర్ గా పనిచేశారు. నిబంధనలను అతిక్రమించి చేసిన కొన్ని అనధికార నియామకాలపై దాఖలయిన ఫిర్యాదుపై జరిపిన విచారణ అనంతరం అలీమ్ సస్పెన్షన్ పై అధికారులు ఆదేశాలు జారీ చేశారు.**(PTC)**

**REALTORS:** భూముల మార్కెట్ విలువలు, స్టాంప్ డ్యూటీ ఛార్జీల సవరణ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని తెలంగాణాలోని రియల్టర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి ముగియగానే ప్రభుత్వంతో సమావేశం కావాలని యోచిస్తున్నారు. భూమి ధరలను పెంచేందుకు ఇది సరైన సమయం కాదని, గతంలో ధరలు పెంచిన కారణంగానే భూక్రయ, విక్రయాలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు.
వివిధ పన్నులు, ఛార్జీల వల్ల రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఇప్పటికే భారంగా ఉన్నాయని, మధ్య, పేదవర్గాల, ప్రజలకు సాధారణ గృహావసతి కూడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. **(DESK)**

**WEATHER:** ఎల్లుండి నుంచి పగటి ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రెండు రోజులపాటు పలు జిల్లాల్లో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది . ఇదిలా ఉండగా, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం నాటికి తుపానుగా మారి ఆదివారం నాటికి పశ్చిమ బెంగాల్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. కాగా, శనివారం నుంచి రాష్ట్రంలోని పలు చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. **(MSL)**

**PM-INTERVIEW :** దేశాన్ని వికసిత భారత్ గా మనందరం ఆకాంక్షించిన విధంగా త్వరిగతిన మార్చడంలో ప్రస్తుత ఎన్నికల ప్రాముఖ్యం , ప్రజలందరికీ తెలుసని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు నరేంద్రమోదీ అన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మోదీ..

ఈ ఎన్నికల్లో అవినీతి వ్యతిరేక ఓటర్లు , ప్రభుత్వ పథకాల లబ్ధిదారులూ తన వెంటే ఉన్నారని చెప్పారు.**(NSD)**

**6TH PHASE :** ఆరవ విడత లోక్ సభ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రంతో ముగిసింది. ఎనిమిది రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో ఈ విడతలో శనివారం అంటే ఈ నెల 25వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. **(DESK)**



**PM-INTERVIEW:** Prime Minister and Senior BJP Leader Narendra Modi said that people across the country know that this is an important election which will ensure that we reach Viksit Bharat at the speed of the country's aspirations. In an interview the Prime Minister said that in the present elections the anti-corruption voter is with him and so is the beneficiary voter. He said, along with it, a large section of the society which wants India to progress rapidly is also firmly backing him and BJP. Modi said, India in recent years, especially after the Covid-19 pandemic, has managed to emerge as one of the fastest-growing major economies. NSD 8

**REALTORS:** Realtors in Telangana are urging the State government to reconsider its decision to revise the Land market values and stamp duty charges. The real estate associations plan to meet with the government after the model code of conduct ends. They are arguing that this not the right time to increase the land rates. They reminded that previous increases in land prises and registration charges have significantly impacted end-users, making property acquisition less affordable. With multiple taxes and charges already burdening the real estate transactions, realtors believe that further increases could make basic housing unaffordable for